## ప్రజాస్వామ్య రక్షణే జైబాపు, జైభీమ్ లక్ష్యం

• ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



పాన్‌గల్‌లోని రైతువేదికలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, జూన్ 12 : ప్రజాస్వామ్య రక్షణే జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యమని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం మండలకేంద్రంతోపాటు తెల్లరాళ్ల పల్లి, కేతేపల్లి చేపట్టిన జైబాపు, జైభీమ్, జై సంవి ధాన్ కార్యక్రమంలో భాగంగా మంత్రి జూపల్లి నాయకులతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఆయాగ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు నీళ్లతో కడిగి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో 35మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్, మాజీ ప్రజాప్రతిని ధులు రవి, వెంకటేశ్‌నాయుడు, పుల్లారావు, భాస్కర్ యాదవ్, రామయాదవ్, బ్రహ్మయ్య, విష్ణు, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోపాల్‌రావు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా 'సీఎం సహాయనిధి'



బాధితుడికి ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

• ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, జూన్ 12 : అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి పథకం నిలుస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన హరిజన నర్సిం హులుకు ఆప రేషన్ నిమిత్తం సీఎం సహాయనిధి పథకం నుంచి మంజూరైన రూ.3 లక్షల ఎల్‌వోసీని గురువారం ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ పత్తి రైతులకు అండగా బీఆర్ఎస్

• బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు డాక్టర్ కుర్వ విజయ్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ కుర్వ విజయ్‌కుమార్

గద్వాల, జూన్ 12 : సీడ్ పత్తి రైతులకు న్యాయం జరిగే వరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ ఎస్ రాష్ట్రనాయకుడు డాక్టర్ కుర్వ విజయ్ కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రెండు దశాబ్దాలుగా సీడ్ పత్తి సాగు చేసే రైతులను కంపెనీలు, ఆర్గనైజర్లు, రాజకీయ నాయకులు మోసం చేస్తూ వస్తున్నారన్నారు. ఈ విషయంపై పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టిం చుకోలేదని ఆరోపించారు. జిల్లాలో సీడ్ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు దృష్టికి తాను తీసుకెళ్లగా, స్పందించిన వారు వ్యవసాయశాఖ కమిషనర్‌తోపాటు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రైతు కమిషన్ చైర్మన్ స్పందించినట్లు చెప్పారు. జిల్లాలో రైతులను కంపెనీలు, ఆర్గనైజర్లు మోసం చేస్తున్న విషయాలను, రైతుల గోస వినడానికి శుక్రవారం జిల్లాకు రైతు కమిషన్ వస్తున్నట్లు చెప్పారు. కమిషన్ ముందు తమ సమస్యలు చెప్పుకోవడానికి శుక్రవారం జిల్లా కేంద్రానికి పెద్ద ఎత్తున సీడ్ పత్తి రైతులు తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎప్పుడు ఉంటుందన్నారు. రైతులకు అన్యాయం చేసే కంపెనీలు, కంపెనీలకు సహకరిస్తున్న ఆర్గనైజర్లు, రాజకీయనాయకుల భరతం త్వరలో పడతామని హెచ్చరించారు. కంపెనీలు ఆర్గనైజర్ల ద్వారా విత్తనాలను పంపిణీ చేయకుండా నేరుగా వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అంద జేయాలన్నారు. అప్పుడే జిల్లాలో ఏ రైతు ఏ కంపెనీకి సంబంధించిన సీడ్ పత్తి సాగు చేశారనేది తెలుస్తోందన్నారు. ఆర్గనైజర్ల వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది సీడ్‌పత్తి సాగు చేసిన రైతులకు ఏ విధంగా కంపెనీలు ధర చెల్లించాయో ఈ ఏడాది కూడా అవే ధరలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసే కంపెనీలు, ఆర్గనైజర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. సీడ్‌పత్తి సాగు చేసి నష్టపోయిన రైతుల వివరాలను, వ్యవసాయశాఖ అధికారు ల ద్వారా కలెక్టర్ నివేదిక తెప్పిం చుకుని వారికి నష్టపరి హారం కంపెనీల ద్వారా ఇప్పించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. 1966 విత్తన చట్టాన్ని సవరణ చేయాలని విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు, కంపెనీల మధ్య దళారి వ్యవస్థ ఉండకూడదని సూచించారు. సమావేశంలో రైతులు నర్సిం హులు, రాముడు, జయన్న, జయరాములు, జగదీశ్, రాజు, తిమ్మప్ప, కృష్ణ, శివ, ఆంజనేయులు , గోవింద్ పా ల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

పెబ్బేరు, జూన్ 12 : పట్టణంలోని ఇండ్లు లేని పేదలకు గురువారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు అంద జేస్తుందన్నారు. మొదటి విడుతలో 140 పేదలకు ఇండ్ల పట్టాలను అందజేస్తుందని, మిగిలిన వారికి మరో విడుతలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

**The Dist. Co-operative Central Bank Ltd.,**
(Government Partnered Bank), MAHABUBNAGAR
Head Office: # 1-6-144/5/A, Post Box No.14, District Court Road, Mahabubnagar- 509001,T.G
RBI LICENCE NO. RPCD. (H) COOP/20/05.08.03/2011-12
( Estd. 27-03-1920) Email: ceo_mbnr@mbnrdccb.org, website: https://dccbmbnr.org

**TENDER NOTICE**

Date: 12.06.2025

**Sealed Quotations are invited for Renovation Work of Branch Building at Branch Wanaparthy, DCCB Mahabubnagar**

**Ref:** Premises/Renovation work of Branch Building at Branch Wanaparthy/2025-26,

The District Co-operative Central Bank Ltd., Mahabubnagar invites sealed quotations/Bids for Construction of Branch Building Wanaparthy, DCCB Mahabubnagar as per the specifications provided by the Bank. Quotations to be submitted at: The District Co-operative Central Bank Ltd., H No.1-6-144/5A, Post Box No. 14, District Court Road, Mahabubnagar.

- For more project details log on to https://dccbmbnr.org
- Date of for Submission of bids / quotations is **13.06.2025,** time: **10.00 AM**.
- Last date for submission of bids / quotations is **20.06.2025,** time: **04.00 PM.**
- Bidding Opening date: **21.06.2025,** time: **04.00 PM.**
- For queries contact 9912222653
- Bank's decision will be final in the Tender process.

Sd/- **Assistant General Manager**

# నడిగడ్డలో జోరు వాన

• లోతట్టు ప్రాంతాలు జలమయం
• ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు



అయిజ : రాయిచూర్ రోడ్డులోని లోతట్టు ప్రాంతంలో నిలిచిన వాననీరు

అయిజ, జూన్ 12 : ఉరుములు, మెరుపులతో కూడిన జోరు వాన నడిగడ్డలో దంచికొట్టింది. గురువారం ఉదయం మొదలైన వాన 2గంటల వరకు ఏకధాటిగా కురిసింది. దీంతో మున్సిపాలిటీలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అయిజ మున్సిపాలిటీలోని పలు కాలనీలు వర్షం నీటితో నిండి పోయాయి. రాయిచూర్ రహదారిలోని ఓ కాలనీ వరద నీటితో ముంచెత్తింది. అక్కడే పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న సంచార జాతులకు చెం దిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అలాగే పట్టణంలోని ప్ర ధాన రహదారులపై నీరు నిలువడంతో రోడ్లన్నీ బురదమయంగా మారాయి. దీంతో ప్రజలు రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వ లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరు తున్నారు.

### మండలంలో 64 మి.మీటర్ల వర్షపాతం

మల్దకల్, జూన్ 12 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బుధవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. కాగా మండలంలో 64 మిల్లిమీటర్ల వర్ష పాతం నమోదు అయినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

### జిల్లాలో భారీ వర్షం

• అయిజలో అధికంగా 70.8మి.మీ.ల వర్షపాతం

గట్టు, జూన్ 12 : జిల్లాలోని పలు మండలాల్లో గురువారం తెల్లవారుజామున మోస్తరు వర్షం కురిసింది. జిల్లాలో అధికంగా అయిజ మండలంలో 70.8మి.మీ.ల వర్షపాతం నమోదుకాగా తక్కువగా మానవపాడు మండలంలో 5.2 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. గట్టులో 57.2మి.మీ.ల వర్షపాతం, కాలూర్‌తిమ్మన్‌దొడ్డిలో 22.6, ధరూర్‌లో 35.6, గద్వాలలో 55.2, ఇటిక్యాలలో 33.2, మల్దకల్‌లో 64.2, రాజోళిలో 54.8, వడ్డేపల్లిలో 48.2, ఉండవెల్లిలో 5.6, అలంపూర్‌లో 15.2మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో సగటు వర్షపాతం 39.0మి.మీ.లుగా నమోదైంది. సీడ్‌పత్తి సాగు ఇదివరకే మొదలు కాగా వరినాట్ల కోసం రైతులు దుక్కులను తయారుచేసి పొలాలను సిద్ధం చేస్తున్నారు. మెట్టపొలాలను కూడా సిద్ధం చేసి ఆరుతడి పైర్ల సాగుచేయడానికి రైతులు సమాయత్తం అవుతున్నారు.

### వర్షంతో రైతులు హర్షం

అయిజ రూరల్ ,జూన్12 : గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా విత్తనాలు నాటుకునేందుకు అదు నైన వర్షం కురవడంతో గురువారం రైతులు తమ పొలాల్లో విత్తలునాటే పనిలో నిమగ్నమయ్యారు.

## ఎన్నికల హామీ మరిచి రైతులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే

• మాట నిలబెట్టుకోవాలని

### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య

ఖిల్లాఘణపురం, జూన్ 12 : గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గణపసముద్రంలో ముంపునకు గురవుతున్న రైతు లకు గత ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లా లట్టుపల్లి గ్రామానికి చెందిన రైతులకు పంట నష్టపరిహారంగా రూ.10లక్షలకు పైగా ఇచ్చిందని, అదే నష్టపరిహారాన్ని మండలకేంద్రానికి చెందిన రైతులకు ఇప్పించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి రైతులకు వాగ్దానం చేశారని గుర్తుచేశారు. గత ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి గణ ప సముద్రం ముంపు రైతులకు రూ.20లక్షల నుంచి రూ.25 లక్షలు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఖిల్లాఘణపురం బ స్టాండ్‌లో చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాట మార్చి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. గురువారం మండల కేం ద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడానికి వచ్చిన ఎమ్మెల్యేను బీ ఆర్ఎస్ నాయకులు, రైతులు కలిసి ఆయనతో ముంపునకు గురవుతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కేఎల్ఐ ద్వారా సాగునీరు చెరువులోకి వస్తే పంటలు పండించుకోవడానికి వీలుకాదని అన్నారు. దీనిపై కూడా ఖచ్చితమైన నిర్ణయం తెలపాలని రైతులు కోరారు.

### అసత్య ప్రచారాలు మానుకోవాలి

ఎమ్మెల్యే మేఘారెడ్డిని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరేందుకే తాను కలవడానికి వెళ్లానని అంతేకానీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కొంతమంది సోషల్‌మీడియాలో పెట్టి వైరల్ చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరేది లేదని, రైతులకు న్యాయం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని రాళ్లకృష్ణయ్య అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, మల్లేశ్, ప్రతాప్ పాల్గొన్నారు.

## ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇస్తే చర్యలే



అయిజ : మెడికల్ దుకాణంలో మందులను పరిశీలిస్తున్న జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్

• జిల్లా ఔషధ నియంత్రణ అధికారి వినయ్‌కుమార్

గద్వాల అర్బన్/ అయిజ. జూన్ 12 : డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపు నిర్వాహకులు రోగులకు మందులు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి వినయ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంతోపాటు అయిజ, మల్దకల్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లోని మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ దుకాణాల్లో ఫార్మసిస్ట్ తప్పని సరిగా ఉండాలని, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదన్నారు. ఔషధ నియంత్రణ నిబంధనలు అతిక్రమించినా, మెడికల్ దుకాణాల్లో కాలం చెల్లిన మందులు విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తే ఏజన్సీలు, దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. అర్హత లేకుండా గ్రామీణ వైద్యులు రాసే మందులను మెడికల్ నిర్వాహకులు ఇవ్వరాదని సూచించారు.

### విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మల్దకల్, జూన్12 : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని పావనంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకున్నది. ఏఎస్సై ఈశ్వరయ్య కథనం ప్రకారం గ్రామానికి చెందిన తెలుగు పరు శురాముడు (45) బుధవారం రాత్రి వీచిన గాలులకు విద్యుత్ స్తంభం వద్ద తన ఇంటికి విద్యుత్ సరఫరా చేసే వైరు కిందకు వేలాడుతూ ఉండడంతో దానిని సరిచేయడానికి చేతులతో వైరు లాగినప్పుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో ఆయన అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య శారదమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్సై తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ దవా ఖానకు తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్ప గించినట్లు తెలిపారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మల్దకల్, జూన్ 12 : మండలంలోని అడవిరావుల చెర్వు గ్రామానికి చెందిన ఆగు నాగరాజు (20) పాము కాటుకు గురికాగా కర్నూల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఏఎస్సై ఈశ్వరయ్య కథనం మేరకు నాగరాజు ఈనెల 10వ తేదీన నేతువానిపల్లి గ్రామశివారులోని తమ పొలంలోని గుడిసెలో రాత్రి పూట పడుకున్నాడు. అయితే రాత్రి సమయంలో పాముకాటుకు గుర య్యాడన్నారు. అయితే ఉదయం కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో ఉండడంతో వెంటనే గద్వాల దవా ఖానకు తరలించగా పరిస్థితి విషమించ డంతో కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. తండ్రి పెద్ద కిష్టన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్ప గించినట్లు తెలిపారు.

### రోడ్డును ధ్వంసం చేసిన కేసులో 6నెలల జైలు శిక్ష

గద్వాల అర్బన్,జూన్ 12 : ప్రభుత్వం వేసిన రోడ్డు ధ్వంసం చేసిన కేసులోని నిందితుడికి 6నెలల జైలుశిక్ష రూ.2వేల జరిమానా విధిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు జడ్జి కల్యాణ్ చక్రవర్తి తీర్పును వెల్లడించారు. కేసు పూర్వపరాల ప్రకారం 2018 ఏడాదిలో గద్వాల మండలంలోని అనంతపురం స్టేజీ నుంచి ఇటిక్యాల మండలానికి ప్రభుత్వం బీటీ రోడ్డు వేయడానికి పనులు ప్రారంభించింది. ఈ క్రమంలో అనంతపురం గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి తన పొలంలో రోడ్డు వేశారని, రోడ్డు వద్దని ప్రభుత్వం వేసిన రోడ్డును జేసీబీ, ట్రాక్టర్ సాయంతో ధ్వంసం చేసి మట్టిని తరలించారు. దీంతో ఆర్ అండ్‌బీ ఏఈ సంగేశ్వర్ లక్ష్మణ్‌కుమార్ ఈవిషయంపై 2018 ఏడాదిలో జనవరి, 5వ తేదీన గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై అంజాద్ అలీకి ఫిర్యాదు చేయగా.. రోడ్డును ధ్వంసం చేసిన ఏ1గా విష్ణువర్ధన్‌రెడ్డి, ఏ2గా డాగ్య నరేశ్‌కుమార్, ఏ3గా బజారన్న, ఏ4గా డొంగుల నరేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం పూర్తి విషయాలను పరిశోధించి కోర్టుకు చార్జ్‌షీట్ దాఖలు అందజేశారు. ఈ క్రమంలో గురువారం మహబూబ్‌నగర్ కోర్టులో ఇరు వర్గాల వాదన అనంతరం విచారణలో నేరం రుజువుకావడంతో నిందితులకు 6నెలల జైలు శిక్ష రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన డీఎస్పీ మొగిలయ్య, సీఐ శ్రీను, అప్పటి ఎస్సై అంజాద్ అలీ, ప్రస్తుత ఎస్సై శ్రీకాంత్, పీపీ కిరణ్ కుమార్, కోర్టు లైజనింగ్ అధికారి నర్సింహులును ఎస్పీ తోట శ్రీనివాస రావు అభినందించారు.

### ఉండవెల్లి ఎస్సైగా శేఖర్

అలంపూర్ చౌరస్తా, జూన్ 12 : ఉండవెల్లి మండలానికి ఎస్సైగా శేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గద్వాల్‌లో డీసీఆర్‌బీలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై ఉండవెల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నామని తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

• అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ




చింతరేవులలో రెవెన్యూ సదస్సులో పాల్గొని ఆన్‌లైన్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

ధరూరు, జూన్ 12 : రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే భూ భారతి చట్టం పని చేస్తుందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండలంలోని చింతరేవుల గ్రామంలో రైతువేదిక భవన్‌లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ప్రతి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు మీ గ్రామంలోనే అధికారులు ఉంటారని తెలిపారు. మీకు ఏ సమస్య ఉన్నా సమస్యల వివరాలతో దరఖాస్తు నింపి ఇవ్వాలన్నారు. అధికారులు ప్రతిరోజూ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని తెలిపారు. అన్ని సమస్యలు జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరేందర్, డీటీ అలి వేలు మంగమ్మ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి

గద్వాల, జూన్ 12 : జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, జిల్లాను బాల కార్మిక రహిత ప్రాంతంగా మార్చేదిశగా పనిచే యాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం కలెక్ట రేట్‌లోని తన చాంబర్‌లో ప్రపంచ బాలకార్మిక వ్యతి రేక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లా కార్మిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలకు ఉజ్వల భవిష్యత్ కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికులుగా మారు తున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. చట్టానికి వ్యతి రేకంగా బాలలను పనిలో చేర్పించుకుంటే శిక్ష తప్పదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి సునంద, డీసీపీవో నర్సింహులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలి



పోలీస్ విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి శాలువా, మెమొంటోలతో సన్మానిస్తున్న ఎస్పీ

• ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, జూన్ 12 : పోలీసులు క్రమ శిక్షణతో సమయపాలన పాటిస్తూ అప్పగించిన విధులను నిబద్ధత పాటిస్తూ సక్రమంగా నిర్వర్తించాలని, నీతి , నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల్లో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వరిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీస్ వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాద పుర్వకంగా ఉండాలని వారి సమస్యను సావధానంగా విని పోలీస్‌స్టేషన్‌లో న్యాయం జరుగు తుందనే నమ్మకం, భరోసా, భద్రత కల్పించాలన్నారు. అనంతరం విధుల్లో మంచి ప్రతిభను కనబర్చిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ శాలువా, మెమొంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, సీఐలు కృష్ణయ్య, శివకురమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, డిసిఆర్బి ఎస్సై రవిప్రకాశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ జడ్జి వి.రజిని

వనపర్తి టౌన్, జూన్ 12: బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి.రజిని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 13ఏండ్ల లోగా పిల్లలు అందరు కూడా ఖచ్చితంగా పాఠశాలలకు వెళ్లాలని సూచించారు. బాల బాలికలను పనిలోకి తీసుకున్న వ్యక్తులు కానీ సంస్థలు కానీ చట్టం ప్రకారం శిక్షకు అర్హుల వుతారని అన్నారు . చట్టాలను వివరించడంలో భాగంగా బాల్య వివాహాల చట్టం, మోటర్ వెహికల్ యాక్ట్, సీనియర్ సిటిజన్ యాక్ట్ గు రించి తెలిపారు. అన్ని రకాల, వర్గాల బాల బాలికలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని అన్నారు. అదేవిధంగా కళాకారులు వారి పాటలతో ప్రజలలో బాల కార్మికులు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, చిన్నమ్మా థామస్, కవిత, రాంబాబు, ఉత్తరయ్య, శ్రీదేవి, కృష్ణయ్య పాల్గొన్నారు.

### నేడు జిల్లాకు రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ రాక

గద్వాల, జూన్ 12 : జోగు ళాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పర్యటించనున్నారని కలెక్టర్ సంతోష్ గురువారం ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 9:30గంటలకు గద్వాల మండలం పూటాన్‌పల్లి గ్రామంలో పర్యటించి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం 11:30గంటలకు కలెక్టరేట్‌లో విత్తన పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని రైతులు, విత్తన సంస్థల ప్రతినిధులు, ఆర్గనైజర్లు తప్పక హాజరై తమ సమస్యలపై కమిషనకు వినతిపత్రాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

### గుర్తింపు లేని రెండు పాఠశాలల మూసివేత

అయిజ, జూన్ 12 : ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుపుతున్న రెండు ప్రైవేట్ పాఠశాలలు అయిజలోని శ్రీ వైష్ణవి, చిన్నతాండ్రపాడులోని సహస్ర విద్యానికేతన్ ( ప్లే స్కూల్) ప్రైవేట్ పాఠశాలలను 2025-26 ఏడాదికి గానూ పూర్తిగా మూసి వేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎంఈవో రాములు గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించరాదని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో నోట్ పుస్తకాలు, ఇతర వస్తువులను తల్లిదండ్రులు, విద్యార్థులు కొనుగోలు చేయరాదని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఎవ రైనా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నోట్ పుస్తకాలు, ఇతర వస్తు వులను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టేట్ సిలబస్‌కు సంబంధించిన పాఠ్య పుస్తకాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆయన యాజమాన్యాలను ఆదేశించారు.

### లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

• జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ప్రేమలత

గద్వాల అర్బన్,జూన్ 12 : పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈనెల 14వ తేదీన నిర్వ హించే జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రేమలత పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన చాంబర్‌లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి , జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీనివాస్‌తో కలిసి జా తీయ లోక్ అదాలత్‌పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ లోక్ అదాల త్‌లో కేసులను పరిష్కరిం చుకొని సమ యాన్ని,డబ్బును ఆదా చేసు కోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని కోర్టుల్లో క్రిమినల్, సివిల్, చిన్న చిన్న కుటుంబ కలహాలు, సరిహద్దు వివాదాలు, వివాహ కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాదాలు తదితర ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుప క్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నిం టిని పరిష్కరిస్తారని తెలిపారు. గతంలో 6,900 కేసులు పరిష్కరించి మన జిల్లా రాష్ట్రంలో 10వ స్థానం నిలిచిందని తెలిపారు. క్షకిదారులు తమ కేసులను లోక్ అదాల త్‌లో పరిస్కరిం చుకొని శాంతియుతంగా సంతోషంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులు ఉన్నారు.

### అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం

వనపర్తి టౌన్, జూన్ 12 : జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడమే హాకీ అకాడమీ లక్ష్యమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన హాకీ అకాడమీ సెల క్షన్స్‌ను డీవైఎస్‌వో సుధీర్‌కుమార్‌రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి సురేందర్ శెట్టిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎస్‌ఏటీజీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న హాకీ అకాడమీలో ఉన్నటువంటి ఖాళీలను పూర్తి చేయడం కోసం సెలక్షన్స్ నిర్వహి స్తున్నామని చెప్పారు. ఈ సెలక్షన్స్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి హాకీ అకాడమీ శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ సెలక్షన్స్‌కి రాష్ట్ర అబ్జర్వర్‌గా సీనియర్ కోచ్ కామేశ్వరరావు వ్యవహరించారు. సెలక్షన్స్‌కు రాష్ట్ర నలుమూలల నుండి 60 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి , జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కుమార్, జిల్లా హాకీ అసోసి యేషన్ అధ్యక్షుడు మన్నెంయాదవ్, కోశాధికారి నిరంజన్‌గౌడ్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గోవింద్‌నాయక్, కోచ్‌లు జావీద్, సాగర్, కేర్ టేకర్ వినయ్‌కుమార్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

### విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు


• జెన్ కో రిటైర్డ్ ఎస్ఈ తిరుపతిరెడ్డి

గోపాల్‌పేట, జూన్ 12 : విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని జెన్ కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పొల్కెపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు తమవంతుగా ఉచితంగా షూస్ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఈశ్వరాచార్యులు, నాగేంద్రం, కవిత, స్వామి, రాజశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

### గట్టు భీముడిని సమాజం మరువదు

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గట్టు, జూన్ 12 : బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడిని సమాజం ఎప్పటికీ మరువదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బలిగేరలో గట్టు భీముడి 6వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గట్టు భీముడి భార్య భువనేశ్వరి, కుటుంబసభ్యులు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు తదితరులు వేర్వేరుగా పాల్గొని భీముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గట్టు భీముడి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, నాయకులు గట్టు తిమ్మప్ప, గడ్డం కృష్ణారెడ్డి, జంబు రామన్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



గట్టు భీముడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు